# — మోపాటి ప్రాజెక్టు —

## మూడు తాలూకాల రక్షిస్తుంది

ఈ ప్రాజక్టు యొ 12600 ఎకరాలు నీటిసప్లయి చేయ గలదని గవర్నమెంటువారు 1922 లో జీ. ఓ. నెం. 87 ప్రకటన చేసియున్నారు. అందుకొరకు దూరపు గ్రామాలు రైతులు సైతం వారి జీవనముల తెగనమ్మి వరిపంటమీద భ్రాంతితోటి ఏకివిగా భూములనుకొని యున్నారు. కాని దరిమిలా 1931, 1932 సంవత్స రములలో "రికార్డు నిలేషన్ ఆయకట్టు" అని ఒక స్పెషల్ ఆఫీసరుగారిచే, వారివారి యిష్టప్రకారం విర్పును సేకరించి ప్రాజక్టుక్రింద మొదటినుంచి నీటి పైరు పెట్టినటువంటి భూములకు ఆయకట్టులో లేకుండగను, యెన్నడుగాని సాగుచేసివుండని బంజరు భూములనంతా ఒకలిస్టుగా తయారుచేసి 1937 డిసెంబరు 31 వ ఒక అచ్చుపుస్తకమును ప్రకటించినారు. సదరు పుస్తకములో కనపరచిన భూములకు రైతులు ప్రతి సంవత్సరము నీటికొరకు దరకాస్తు పంపవలసినవసరములేదనియు, సదరు లిస్టులోలేని భూములకు నీరు పారించుకొనినయెడల అట్టి భూభాగములకు తగుసైన పినాల్టి నీటిశిస్తు విధించబడుననియు (1922 జీ ఓ. నెం. 87 ప్రకటనకు విరుద్ధముగా) యీ 8419.45 ఎకరాలు మాత్రమే నీటిపారుదల కావలెనని కట్టు ప్రభుత్వమువారు ప్రకటన చేసియున్నారు. తదుపరి ప్రింటెడ్ పుస్తకములోలేని భూమ లనే నెపముతో మొదటినుంచి పారుదల చేయుచుండిన భూములకుసైతం పినాల్టీ విధించుటయు ఇందును గురించి అలన పాలన లేకపోవుటయు తటస్థించినది. కాని ప్రస్తుతపు యుద్ధకారణపు ఆహారకొరత వల్ల ఆయకట్టునమన్న అంతరించి పోరంబోకులు గూడా పైరుపెట్టుటకు అవకాశం యేర్పడియున్నది. కాని తిరుగా యెప్పుడు ఆయకట్టునమన్న తమనెత్తి మీద పడగలదోయను సందేహము రైతులకు లేకపోలేదు.

యీ ప్రాజక్టుమూలమున రైతులు రెండుకారకప కేవలచందముల సెమరటి జీవనములకు స్వస్తిచెప్పుటయు చెరువులో నీరులేనిసంవత్సరం పట్టిచేతులతో కాలయాపన చేయుటయు తటస్థించుచున్నది. వరి పైరు సాగుచేయుటకు దున్నపోతులే చాలును. కాని రాగి వగైరాపైరులకు మోటతోలుటకు బలమైన ఎద్దులు కావలయును. అసలే సారవంతముకానట్టి భూములలో, మితిమీరిన వెంకటగిరివారి శిస్తులతో క్రుంగిపోయిన రైతులు యెప్పటికప్పుడు వ్యవసాయము మార్పులకు వలనుపడదు. యేటికి వెళ్లవలచ్చినను పక్కకు గతుకుపిరే ప్రాప్తమైనట్లు యీ యుద్ధపు మూలమున ధాన్యమునకు యేర్పడినకొంతకు ప్రస్తుతము ంతే ధరలకుతెగినట్లు ప్రతిసంవత్సరము పంట పండగలిగితే రైతులు కొంతవరకు తెప్పరిల్లియుండగలిగెడివారు.

వానలురాకను, వానలువచ్చియు మేము నిర్భాగ్యులమే. ఏవిధముగ జరుగనున్నదో ఏవిధముగా గడవవలయునో తెలియుటలేదు. యిదివరలో పండినను, పండకున్నను యితరప్రదేశములనుంచి విరివిగా ధాన్యం లభించుచుండెను. యిప్పుడు అట్టిఅవకాశం ఎంతమాత్రంలేదు. గనుక యిట్టి ఆపదసమయంలో నైనా ఆదరించినటువంటి మోపాటిప్రాజక్టునకు మోక్షము కలుగుటకు ప్రయత్నపడవలసినదిగా శ్రీ బత్తైన పెదమాళ్లనాయుడు యం. యల్. ఏ. గారిని తరితరులంతా రైతులు కోరుటయు వారు సహాయపడుటయు ధర్మము. 'పాలేరు, పిరెళ్లవాగు, ఉప్పుటేరు' యీమూడు ఏరులలో కొన్నిటిసిగాని అన్నిటిగాని చెరువుకుమళ్ళించినచో మూడు తాలూకాలవారిని శాశ్వతముగా కరువునుంచి కాపాడినట్లేయౌంచవచ్చును ప్రస్తుతము సహాయపడుటకు సైన ప్రజాప్రభుత్వ మున్నది మళ్లించుటకు అనవసరముగా సముద్రములోకలిసే యేట్లున్నవి. కాని అంగిటిలో అన్నముంటినను అట్లునినోట కనిపున్నవిప్పట్లు, యిది ప్రజాప్రతినిధులు తెలుసుకొని పాటులుగాని తేవలెను. కనుక జిల్లాలోని నాయకులు తమ అవసరములకొంతే తొలగించుటకు రైతులయొక్కటట్టుల తొలగించుటకుగూడా సంతాపముతో వారివారి విధ్యుక్తధర్మములను నెరవేర్చుకొనెదరని ప్రార్థన.

—భూమాటి కృష్ణమూర్తి.

## జమీన్‌రైతులకు హెచ్చరిక

—///—

జమీందారీ స్వంతభూములలోని కౌలుదారులను కదలించకుండాను, కౌలుదారు జమీందార్లకు చెల్లించవలసినశిస్తుకు నష్టంకలుగకుండాను ప్రభుత్వంవారు అంగీకరించిన చట్టమునకు విరుద్ధముగ రైతులను వెంగించుచున్నారని, 2 వ నంబరుభూముల్లో దౌర్జన్యముగ కౌలుదారుని చేరకుండజేస్తున్నారని తక్షణ మార్గమేమిటని చాలామంది వ్రాయుచున్నారు. కాన దిగువయిర్పిన పంపాప్రకారం కౌలుదార్లు నడచుకోగోరుచున్నాను.

రైతులలో ఐకమత్యం అత్యవసరం. కౌలుదారులందరు జమీందారు చట్టవిరుద్ధ చర్యలు ప్రారంభించినప్పుడు అర్జీలద్వారా తమహక్కులనున్నూ, జమీందారు దౌర్జన్యమునుగూర్చి స్థానిక ప్రజాపంస్థలైన కాంగ్రెస్ రైతుకాంగ్రెస్ సంఘములకు, కలెక్టరుకు, పోలీసువారికి తెలియపరచవలెను. చట్టముయొక్క ఉద్దేశ్యం అమలుజరుప గాక్కుల ఆతకారులకున్నది. తమశక్తికొలది ఎదిరించుట న్యాయమే. నిస్పృహులై యూరకుండరాదు. దౌర్జన్యా ఎదుర్కొనుటకు సిద్ధపడాలి. న్యాయంగా రైతుస్వాధీనంలోవున్న భూమినిమినహా, చట్టంవచ్చినదిగదా యని తొందరపడి ఎవ్వరు భూమిలో ప్రవేశించరాదు. చట్టంవచ్చినతరువాత ప్రవేశించపోవుటంవల్ల సంరక్షణ యేర్పడి కోర్టులకు పోవలసివచ్చును.

ఏభూమివిషయమై తగాదావచ్చినను ఆరులలోవున్న అక్షరంప్రకారం వ్యవహారం జరుపుకోవడం మంచిది అంతేగాని రైతులలో రైతులు పార్టీలపడి నష్టపడవద్దు.

చెరువు పోరంబోకుభూములు అమ్ముతున్నారని తెలుస్తుంది. యివి సామూదాయకభూములు. ఎవ్వరు కొనరాదు. కలెక్టర్ల అనుమతిలేయని జమీందారీ ఏరియాలలోని సైభూములు అమ్మకొలుచెల్లవు.

లంకభూములలోని రైతులుకూడా తమభూములను వదలవద్దు. చట్టబద్ధమైన పోరాటం సాగించవలెను.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య.
అధ్యక్షుడు, ఆ. రా. రై. కాంగ్రెస్.

---


## పందలూరు

గ్రామకమిటీ సభ్యుని అనుయాయులకే మూప్ప తీసగుర్ద పంపకం జరుగుతున్నందున రీలయకోలాగుర్త లేసంటున్నాడటనే మాటర్తా! —ఒకనీరోడు.

D. C. M. 80.

సూపరు ఫాస్ ఫేట్లు వేసిన దీ
చెరకు పంట



మీరే పరీక్షచేసిచూడండి. మీభూమికి డి. సి. యమ్. సూపర్ ఫాస్ ఫేట్లువేసి మీచెరకుపంట ఎంతబాగా పెరుగుతుందో ఎంతత్వరగా పక్వానికివస్తుందో గమనించండి. ఏటేటా పండించటంవలన భూమినుంచి పోయే సారాన్నే డి. సి. యమ్. సూపర్ ఫాస్ ఫేట్లు తిరిగి లభింపచేస్తాయి.

డి. సి. యమ్. సూపరు ఫాస్ ఫేట్లు అత్యుత్తమమైన ఎరువులేకాక, వరి, గోధుమ, టీ, కాఫీ, పొగాకు, దబ్బరు, చెరకు, బంగాళాదుంపలు, పళ్లు, కూరగాయలు, జనప, జొన్న మొదలైనవి పండే పంటభూములకు ముఖ్యంగా పనికివస్తవి.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి
డిసిఎమ్
సూపరు ఫాస్ఫేట్లు

మీభూమిని సారవంతంగా చేయటానికి డి. సి. యమ్. సూపర్ ఫాస్ ఫేట్లు.

సూపరుఫాస్ ఫేట్ల ప్రయోజనాలు, వెలలు మొదలైన వివరాలకు:

డి. సి. యమ్. కెమికల్ వర్క్స్, పోస్టుబాక్సు నెం. 211, నజాఫ్ ఘర్ రోడ్డు, ఢిల్లీ.

